



# ఘనంగా బతుకమ్మ సంబరాలు..

**శెనార్తి మీడియా,ఆదిలాబాద్:**

ఆదిలాబాద్ లోని పలు విద్యా సంస్థల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.దసరా సెలవులు ప్రారంభం కానున్న నేపథ్యంలో పాఠశాలలు, కళాశాలల్లో ముం దస్తు సంబరాలు అంబరాన్ని తాకాయి.శనివారం మావలలోని విద్యార్థి సంస్థలు నిర్వహించిన ఈ వేడుకల్లో సాంప్రదాయ దుస్తు లు ధరించిన విద్యార్థినులు, చిన్నారులు బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు.



## జాతీయ స్థాయి సదస్సులో రిమ్స్ డైరెక్టర్..




- **రోగుల భద్రతపై అవగాహన..**

**శెనార్తి మీడియా,ఆదిలాబాద్:**

ఆసుపత్రుల్లో రోగుల భద్రతపై ఆంధ్ర ప్రదేశ్ లోని మంగళగిరిలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ పాల్గొన్నారు. ప్రీ ఆర్టిజింగ్ పేషంట్ సేఫ్టీ హెల్త్ కేర్ జాతీయ సదస్సును కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వారు మంగళగిరి ఎయిమ్స్ యాజమాన్యం రెండు రోజుల అవగాహన కార్యక్రమం నిర్వహించగా దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.ఆసుపత్రిలో చికిత్సలు అందించేటప్పుడు రోగులకు ఎలాంటి మందులు అందించాలి? నిర్వహణ తీరు? తదితర అంశాల్లో అవగాహన కల్పించినట్లు రిమ్స్ డైరెక్టర్ తెలిపారు.

## దేశిదారు తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్..



- **ఎక్సైజ్ సీఐ రేండ్ల విజేందర్..**

**శెనార్తి మీడియా,ఆదిలాబాద్:** దేశీదారును అక్రమంగా మహారాష్ట్ర నుంచి జిల్లాకు తరలిస్తున్న ఇద్దరిపై కేసు లు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ ఎక్సె జ్ సీఐ రేండ్ల విజేందర్ తెలిపారు.భీంపూర్ మండలం కరంజి గ్రా మానికి చెందిన కడదారపు ఇస్తారి, వడూర్ గ్రామానికి చెందిన పూనెరావులు ద్విచక్రవా హనాలపై తరలిస్తుం డగా వారి వద్ద నుంచి 90 ఎంఎల్ గల 150 దేశీ దారు మద్యం సీసాలు,వాహనాలు సీజ్ చేసుకుని రిమాండ్ కు తరలించా మన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి..

**ఉప ముఖ్యమంత్రిని కలిసిన టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి..**

**శెనార్తి మీడియా,ఆదిలాబాద్:**



ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు,టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి సుజాత దంపతులు కలిశారు.ఇటీవల తిరిగి పార్టీలో చేరిన సుజాత, ఆశన్న దంపతులు శనివారం హైదరాబాద్ లో డిప్యూటీ సీఎంను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పాటుపడాలని భట్టి విక్రమార్క వారికి సూచించారు.

## యూరోపియన్ విమానాశ్రయాలపై సైబర్‌దాడి

**పలు విమానాలు రద్దు..కొన్ని ఆలస్యం**

న్యూఢిల్లీ : లండన్‌లోని హీత్రో, బెల్జియంలోని బ్రసెల్స్, జర్మనీలోని బెర్లిన్ సహా పలు యూరోపియన్ విమానాశ్రయాలు సైబర్‌దాడికి గురయ్యాయి. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలిగింది. సైబర్ నేరగాళ్లు సర్వీస్ ప్రొవైడర్లను లక్ష్యంగా చేసుకోవడంతో చెక్-ఇన్, బోర్డింగ్ వ్యవస్థలు వంటి సేవలు నిలిచిపోయినట్లు- విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. విమానాశ్రయ సేవల్లో అంతరాయం నెలకొనడంతో అనేక విమానాలు ఆలస్యం కాగా.. పలు విమానాలు రద్దయినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. దీంతో వివిధ దేశాలకు వెళ్లాల్సిన వేలాదిమంది ప్రయాణికులపై ప్రభావం పడింది. విమానాల స్థితిని తెలుసుకోవడానికి సంబంధిత వెబ్‌సైట్లను పరిశీలిస్తూ ఉండాలని విమానాశ్రయ అధికారులు ప్రయాణికులకు సూచించారు. సైబర్ దాడి కారణంగా బ్రసెల్స్ విమానాశ్రయంలోని ఆటోమేటెడ్ చెక్‌ఇన్, బోర్డింగ్ సేవలు పనిచేయడం లేదని అక్కడి అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం సిస్టమ్‌ను సరిచేసేందుకు తమ సాంకేతిక బృందం శ్రమిస్తోందని..త్వరలో సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటికే విమానాశ్రయానికి చేరుకున్న ప్రయాణికుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు- చేసినట్లు- తెలిపారు. యూరప్‌లోని దాదాపు అన్ని ప్రఖ్యాత విమానాశ్రయాలు సైబర్ దాడికి గురైనట్లు- అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. సిస్టమ్ ప్రొవైడర్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య వల్ల విమానాలు ఆలస్యమవ్వడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నట్లు- తెలిపాయి.

## బదిలీపై వెళ్తున్న సీఈఓ కు సన్మానం

**శెనార్తి మీడియా, ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సీఈవోగా పనిచేసి.. ఆయిల్ ఫెడ్ ఎండిగా వెళ్తున్న గోపిడి జితేందర్ రెడ్డిని శనివారం ఆయన నివాసంలో తలమడుగు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకల రవికాంత్ యాదవ్, నాయకులు గోక భూమారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.



## అక్రమ నల్లా కనెక్షన్లపై 49 మందిపై కేసు

**శెనార్తి మీడియా, హైదరాబాద్:**

జలమండలి నీటి పైపులైన్ నుంచి అనుమతి లేకుండా అక్రమ నల్లా కనెక్షన్లు తీసుకున్న 49 మందిపై విజిలెన్స్ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. రెడ్‌హిల్స్ హై లెవెల్ సెక్షన్ పరిధిలోని బజార్‌ఘాట్‌లో మైరాజ్, ఇరామ్ ఫార్చ్యూన్ అపార్ట్‌మెంట్లలో అనుమతి లేకుండా 20 ఎంఎం నల్లా కనెక్షన్ తీసుకున్న 48 మందిపై నాంపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. అలాగే అఘాపురాలోని ఓ ఇంటిలో రెండు అక్రమ కనెక్షన్లు బయటపడటంతో భవన యజమాని సలాహుద్దీన్‌పై హబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అనుమతి లేకుండా నల్లా కనెక్షన్లు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని జలమండలి అధికారులు హెచ్చరించారు. అక్రమ కనెక్షన్లు లేదా డొమెస్టిక్ కనెక్షన్‌ను వాణిజ్య అవసరాలకు



వినియోగిస్తున్న వారిని గమనించిన పక్షంలో 99899 98100 నెంబర్‌కు సమాచారం అందించాలని విజిలెన్స్ బృందం విజ్ఞప్తి చేసింది.

# దేశం విడిచి వెళ్లండి

## సిరియన్లకు అమెరికా హెచ్చరిక

న్యూయార్క్,సెప్టెంబర్20 :అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా.. సిరియన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది. దీని కింద రక్షణ పొందుతున్న వారంతా 60 రోజుల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరించింది. తాత్కాలిక రక్షణ హోదా కింద వేలాదిమంది సిరియన్లు అమెరికాలో నివసిస్తున్నారు. 2012 నుంచి దాదాపు 6వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు- అంచనా. ఈ క్రమంలో వారి బహిష్కరణపై అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ నెలకొన్న పరిస్థితులు వారిని తిరిగి స్వదేశానికి వెళ్లకుండా నిరోధించలేవని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ- అధికార ప్రతినిధి ట్రిసియా మెక్లాఫ్లిన్ స్పష్టం చేశారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఉగ్రవాదం, ఉగ్రకార్యకలాపాలకు సిరియా కేంద్రంగా మారిందని, తమ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అక్కడి వారిని తమ దేశంలో ఉండేందుకు అనుమతించడం కుదరదని ట్రిసియా పేర్కొన్నారు. 60 రోజుల గడువులోగా స్వచ్ఛందంగా దేశం వీడాలని, లేదంటే సంబంధిత చట్టాల కింద అరెస్టు, డిపోర్టేషన్ చేస్తామన్నారు.

## మునిసిఫ్ కోర్టు ఏర్పాటు చేయాలని వినతి



**శెనార్తి మీడియా, శంకరపట్నం:**

కరీంనగర్ జిల్లా సైదాపూర్, శంకరపట్నం మండలాలకు కలిపి మునిసిఫ్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం న్యాయవాదులు జిల్లా జడ్జి ఎస్. శివకుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ రెండు మండలాలకు ఒకే కోర్టు ఏర్పడితే కక్షిదారులకు ఎంతో మేలు జరుగుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు కోరిమి నరసింహస్వామి, అందే వెంకటేశ్వర రావు, కొరిమి ప్రవీణ్ కుమార్, బక్కి అనిల్ కుమార్, రుద్రారపు రవి, బార్ అసోసియేషన్ కోశాధికారి బాగోతం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణకు సమన్వయంతో పని చేయాలి

- **వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**శెనార్తి మీడియా, హన్మకొండ:**

బాలల సంరక్షణ కోసం అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పిలుపునిచ్చారు.శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్–XI విజయవంతం సందర్భంగా అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు చెందిన పోలీసులు, మహిళా–శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.ఈ




సందర్భంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని, విజయవంతంగా పనిచేసిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 177 మంది చిన్నారులను చాకిరీ నుంచి బయటకు తీశామని, ఇకపై వారు మళ్లీ బాల కార్మికులుగా మారకుండా పునరావాస ప్రణాళికలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బాల



కార్మిక రహిత సమాజం మన అందరి లక్ష్యమని స్పష్టం చేశారు.

## సర్వే నిలిపివేయాలని లింగాపూర్ రైతుల వినతి



**శెనార్తి మీడియా, శంకరపట్నం:**

లింగాపూర్ గ్రామానికి చెందిన 23 మంది రైతులు తహసీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. గత 40 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన భూములను తమకు తెలియకుండా సర్వే నిర్వహిస్తున్నారని వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. మెట్పల్లి శివారులో ఉన్న ఆ భూముల్లో వరి పంట సాగు చేస్తుండగా సర్వే కోసం కనీలు పాతడంతో పంట దెబ్బతిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తులు దొంగ రిజిస్ట్రేషన్ చేసి తమ భూమి ఉందంటూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.